తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463



# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 287 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 29 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.





### అభివృద్ధి కోసం చేసిన అప్పులపై

# ప్రభుత్వం స్పష్టత కరువు

**దిక్కుతోచని పరిస్థితిలో సర్పంచులు**

- రాష్ట్ర ప్రభుత్వం ముందు సర్పంచ్ల డిమాండ్లు
- బిల్లులు ఇస్తే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుకు సై
- లేనిపక్షంలో పంచాయతీలకు తాళం వేసి నిరాహార దీక్షలు

2 లో..



## ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన ప్రొ. కోదండరామ్

అనంతరం తొలిసారి మీడియా సమావేశం ఏర్పాటు

ప్రజాస్వామిక పాలన అందజేయడమే కాంగ్రెస్ లక్ష్యం



2 లో..

## కాళేశ్వరం ప్రాజెక్టు లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఎడారి అయ్యేది

బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎర్రబెల్లి దయాకర్



2 లో..



## రేవంత్‌కు సీఎం కుర్చీ కేసీఆర్ పెట్టిన భిక్ష

**కేసీఆర్ తెలంగాణ తెచ్చాకే రేవంత్ సీఎం**

**సంచలన వాఖ్యలు చేసిన మాజీ మంత్రి హరీష్ రావు**

తెలంగాణ బ్యూరో, జనవరి 28 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. కేసీఆర్ తెలంగాణ తెచ్చాకే రేవంత్ సీఎం అయ్యారన్నారుని, రేవంత్‌కు సీఎం కుర్చీ కేసీఆర్ పెట్టిన భిక్ష అని ఘాటూగా స్పందించారు. తాము సన్న బియ్యం ఇవ్వాలనుకుంటే కాంగ్రెసోళ్లు ఉన్న

మిగతా 2 లో

### మంత్రివర్గ విస్తరణకు అడుగులు వేస్తున్న

# రేవంత్ సర్కార్

**పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే విస్తరణకు భావిస్తున్నట్లు సమాచారం**



2 లో..

## కేసీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మాజీ ఎంపీ మధు యాష్కీ

కేసీఆర్ ఫామ్ హౌస్‌పై విచారణ చేసి అవినీతిని వెలికితీస్తాం




2 లో..

## మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలు

పకడ్బందీ ఏర్పాట్లలలో నిమగ్నమైన అధికారులు

పదో తరగతి వార్షిక పరీక్షలకు 2700 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

2లో..






### యూనివర్సిటీల్లో వీసీల నియామకానికి

## నోటిఫికేషన్ జారీ

- 10 యూనివర్సిటీల ఖాళీల
- దరఖాస్తుకు చివరి తేదీగ ఫిబ్రవరి 12
- ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి

2

## టీఎస్పీఎస్సీ బోర్డులో ఆంధ్ర వ్యక్తికి చోటు



**చర్చ నియాంశంగా మారిన స్థానికేతరుని నియామకం**

**ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక కూడా ఇలాంటి నియామకాలపై పలువురికి అసంతృప్తి వ్యక్తం**

.. వివరాలు 2లో

## రేషన్ కార్డుల ఈ-కేవైసీ గడువుపై ప్రభుత్వం కీలక నిర్ణయం

ఫిబ్రవరి చివరి వరకు పొడిగిస్తూ ప్రకటన జారీ




2 లో..

# అభివృద్ధి కోసం చేసిన అప్పులపై "ప్రభుత్వం" స్పష్టత కరువు



తెలంగాణ బ్యూరో, జనవరి 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీ కాలం ఈ ఏడాది ఫిబ్రవరి 01తో ముగియనున్నది. కాగా గ్రామాలను అభివృద్ధి సర్పంచ్‌లు తలకు మించిన అప్పులు చేశారు. ఎంతకూ నిధులు విడుదల కాకపోవడం వల్ల అప్పుల బాధలు భరించలేక కొంతమంది సర్పంచ్ లు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలకు సుమారు రూ.1,200 కోట్ల బకాయిలు సర్పంచులకు రావాల్సి ఉండగా రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు 30 నెలలుగా నిలిపివేసింది. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీ కాలం ఈ ఫిబ్రవరి 01తో మ-ుగియనున్న నేపథ్యంలో సర్పంచ్ లు ఆందోళనకు గురవుతున్నారు. అభివృద్ధి కోసం చేసిన అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం పై తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని సర్పంచ్ లు ప్రభుత్వాన్ని తమ డిమాండ్లతో విన్నవించుకున్నారు.




**సర్పంచ్ల డిమాండ్లలో ముఖ్యమైన అంశాలు**

- పదవీ కాలాన్ని జూన్ వరకు పొడిగించాలి.
- ప్రత్యేక అధికారులను నియమించకుండా గ్రామ సర్పంచులకే పూర్తి అధికారాలు ఇవ్వాలి.
- ఫిబ్రవరి 2లోగా పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలి.
- బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయలేకపోతే పంచాయతీలకు తాళాలు వేసి రిలే నిరాహార దీక్షలు చేస్తాం.
- సమస్యలను పరిష్కరిస్తే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అండగా ఉ ంటాం.
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తే వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అండగా ఉ ంటామని వారు వ్యాఖ్యానించారు.

కేసీఆర్ ప్రభుత్వం సర్పంచ్‌లను పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన సర్పంచ్‌లకు న్యాయం చేయాలని కోరారు.

## యూనివర్సిటీల్లో వీసీల నియామకానికి నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్, జనవరి 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని 10 యూనివర్సిటీల్లో వీసీల (వైస్ ఛాన్సలర్ల) నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసింది ఉన్నత విద్యా మండలి. ఉస్మానియా యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్టీయూ, కాకతీయ యూనివర్సిటీ, మహాత్మాగాంధీ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీల వీసీల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రం 5గంటలలోపు వీసీ పోస్టు కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చారు. అప్లికేషన్ తో పాటు అవసరమైన అన్ని పత్రాలను జత చేసి రిజిస్టర్ పోస్టు చేయాలని సూచించారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్: %షఘ్.ంఎష్ట్రవ.ఖఎ.అఅ%. ప్రస్తుతం ఉన్న వైస్ ఛాన్సలర్ల టెర్మ్ 2024 మే వరకు ఉంది. దీంతో కొత్త వీసీల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది ప్రభుత్వం.

## టీఎస్పీఎస్సీ బోర్డులో ఆంధ్ర ప్రదేశ్ వ్యక్తికి చోటు

తెలంగాణ బ్యూరో, జనవరి 28 (తీన్మార్ న్యూస్): టీఎస్పీఎస్సీ బోర్డులో ఆంధ్ర ప్రదేశ్ కి (స్థానికేతరునికి) చెందిన వ్యక్తికి చోటు కల్పించడం ఇప్పుడు పెద్ద చర్చకి దారి తీసింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఆంధ్రకి చెందిన వాళ్లకు అవకాశం ఇవ్వడం ఏమిటని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అసలు విషయంలోకి వెళ్తే ఈమధ్యనే ఏర్పాటైన తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డు సభ్యుల్లో ఆంధ్రప్రదేశ్ కి సంబంధించిన యరబాడి రామ్మోహన్ రావు అనే వ్యక్తికి కాంగ్రెస్ ప్రభుత్వం చోటు కల్పించింది. రామ్మోహన్ రావు కృష్ణా జిల్లా నందిగామ ప్రాంతానికి చెందిన వ్యక్తి. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగుల విభజన ప్రక్రియలో భాగంగా రామ్మోహన్ ని ఆంధ్ర ప్రదేశ్ కి చెందిన వ్యక్తిగా గుర్తించి అతనికి పోస్టింగ్ ఇవ్వకుండా తిరస్కరించింది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అతనిని పరిగణలోకి తీసుకొని పోస్టింగ్ ఇచ్చింది. ప్రస్తుతం ఆయన టీఎస్‌జెన్‌కోలో ఈడీగా కొనసాగుతున్నారు. ఏప్రిల్ నెలలో పదవి విరమణ చెయ్యాల్సిన రామ్మోహన్ రావును టీఎస్పీఎస్సీ బోర్డులో సభ్యుడిగా నియమించడం వెనుక ఎవరి హస్తం ఉందని చర్చ జోరుగా నడుస్తుంది.

## మంత్రివర్గ విస్తరణకు అడుగులు వేస్తున్న రేవంత్ సర్కార్



తెలంగాణ బ్యూరో, జనవరి 28 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ కిలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పార్టీ, పాలనా పరంగా వేగంగా తన ఆలోచనలను అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవులు భర్తీ చేసిన రేవంత్ ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ గురించి కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. ఫిబ్రవరి ద్వితీయార్థంలో పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుందని అంచనా. ఈ లోగానే మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని భావిస్తున్నా రు. ముఖ్యమంత్రి రేవంత్ తన మంత్రివర్గ విస్తరణకు నిర్ణయించారు. మొత్తం 18 మంది వరకు మంత్రివర్గంలో అవకాశం ఉంది. దీంతో, ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆరు బెర్తులను భర్తీ చేసేందుకు కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి రెండో వారంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆ తరువాతి వారంలో ఎప్పుడైనా పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే ఛాన్స్ ఉంది. ఈ లోగానే పూర్తి కేబినెట్ తో పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని రేవంత్ భావిస్తున్నారు. ఈ మేరకు జాబితాకు హైకమండ్ ఆమోదం కోసం వేచి చూస్తున్నారు. అధినాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే ఫిబ్రవరి తొలి వారంలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని పార్టీ వర్గాల సమాచారం. ఇక, రేవంత్ మంత్రివర్గంలో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం దక్కలేదు. ఇప్పుడు ఆ జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తూనే..సామాజిక సమీకరణాల ఆధారంగా కొత్త మంత్రులను ఖరారు చేయనున్నారు. అదిలాబాద్ నుంచి గడ్డం బ్రదర్స్ మంత్రివర్గంలో స్థానం ఆశిస్తున్నా రు. అయితే సామాజిక సమతుల్యతలో వీరికి అవకాశాలు దక్కటం కష్టంగా మారుతోంది. అదే జిల్లా నుంచి వెలమ వర్గానికి చెందిన ప్రేమ సాగర్ రావు, నిజామాబాద్ నుంచి మదన్ మోహన్ రావు మంత్రి పదవుల పైన ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే ఇదే సామాజిక వర్గం నుంచి జూపల్లి మంత్రిగా ఉన్నారు. నిజామాబాద్ నుంచి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి , రంగారెడ్డి నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఈ ఇద్దరిలో ఒకరికి ఛాన్స్ ఖాయమని చెబుతున్నారు.

# రేవంత్‌కు సీఎం కుర్చి కేసీఆర్ పెట్టిన భిక్ష

**మొదటి పేజీ తరువాయి**



బియ్యం ఇవ్వరని విమర్శించారు. ఆదివారం మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పార్లమెంట్ ఎన్నికలు కాగానే కాంగ్రెస్ వాళ్లు లంకె బిందలు లేవంటూ చేతులు ఎత్తేస్తారన్నారు. సెక్రెటరీయేట్ లో ఫైళ్లు ,కంప్యూటర్ లు ఉంటాయి.. కానీ లంక బిందలు ఉండవంటూ వ్యాఖ్యానించారు. మార్చి 17 లోపు రుణమాఫీ, మహిళలకు 2500, ఇవ్వాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. 100 రోజుల్లోపు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలు కర్రుకాచి వాత పెడతారని హరీష్ రావు అన్నారు. ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసి అధికారంలోకి వచ్చిందని హరీష్ రావు ఆరోపించారు. పాలు ఏవో, నీళ్లు ఏవో తెలిపోయిందని కర్ణాటకలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. కరెంట్ 14 గంటల కంటే ఎక్కువ ఇవ్వడంల లేదన్న హరీష్ రావు కాంగ్రెస్ వచ్చాక మోటార్లు కాలుతున్నాయన్నారు. డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారని, రుణమాఫీ చేయకుండా పార్లమెంట్ ఎన్నికలకు వస్తే ఓట్లు వేస్తారా అని హరీష్ రావు ప్రశ్నించారు. రైతు బంధు వేస్తామంటే ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశారని ఆరోపించారు. రూ. 4వేల పెన్షన్ ఏమైందని హరీష్ అన్నారు. ఇచ్చిన హామీల గురించి అడిగితే దాడి చేస్తున్నారని, పాలన చేతకాక ప్రతిపక్షాల మీద కోపానికి వస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల మీద కేసులు పెడితే ప్రజలు తిరగబడతారని హరీష్ అన్నారు. రైతులకు ఇస్తాన్న రూ. 500 బోనస్ ఏమందని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల లోపు బోనస్ పై జీఓ ఇవ్వాలని హరీష్ డిమాండ్ చేశారు. తాము చెప్పింది చేశామని, చెప్పనివి కూడా చేశామని హరీష్ అన్నారు. ఎంపీ ఎన్నికల్లో మెదక్‌లో గులాబీ జెండా ఎగరవేస్తామని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. చార్ సౌ బిస్ హామీలను ప్రజల్లో చర్చ పెట్టాలని కార్యకర్తలకు సూచించారు. అసెంబ్లీలో ప్రజల పక్షాన కొట్లాడుతామన్నారు. భవిష్యత్తు మనదేనని, పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మెదక్‌లో భారీగా ఓట్లు వేయిద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హామీలపై చర్చ పెట్టాలని, ఇచ్చిన హామీలు అమలు చేసేదాక ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. ఇక కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొదన్న హరీష్ రావు.. పార్టీ అందరికీ అండగా ఉంటుందని మీ ఇచ్చారు. చీకటి తర్వాత వెలుగు వస్తుందని, ఓటమి తర్వాత గెలుపు దక్కుతుందని చెప్పుకొచ్చారు.

## ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన ప్రో. కోదండరామ్

హుజూరాబాద్, జనవరి 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీగా గెలుపొందారు. కోదండరామ్ ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో తొలిసారి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. పీవీ జిల్లా కోసం ఎనిమిదేళ్లుగా పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు. భూసంస్కరణకు ఆద్యుడు పీవీ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వంపై బీఆర్ఎస్ అసహనం వ్యక్తం చేస్తోందన్నారు. పైసలతో ఏమైనా చేస్తాం అనే అహంభావం బీఆర్ఎస్ నాయకులలో ఉందని విమర్శించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో పనిచేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ ధోరణిని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామిక పాలన అందజేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. ఎమ్మెల్సీగా నాకు కొత్త బాధ్యత ఇచ్చారని తెలిపారు. ఉద్యమకారుడిగా నాకు గుర్తింపు ఇచ్చింది కాంగ్రెస్ అని కొనియాడారు. బీఆర్ఎస్ సంఘాలను చీల్చింది.. ఘర్షణ వాతావరణం నెలకొల్పిందని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తామన్నారు. జనసమితిని కాంగ్రెస్‌లో విలీనం చేయబోనని స్పష్టం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం సహకరిస్తానన్నారు.


## కాళేశ్వరం ప్రాజెక్టు లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఎడారి అయ్యేది

పాలకుర్తి, జనవరి 28 (తీన్మార్ న్యూస్): పాలకుర్తి నియోజకవర్గ బృందవన్ గార్డెన్ లో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ మీటింగ్ కి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు జాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఎర్రబెల్లి ట్రస్ట్ నుండి ఎన్నో పనులు చేసాం. నిరుద్యోగులకు ఉపాధి కల్పించి వెయ్యి మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాము. పాలకుర్తిలో ఇరవై వేల మందికి డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాము. కరోనా సమయంలో పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతీ ఒక్కరిని కంటికి రెప్పలా కపాడుకున్నాం. పాలకుర్తి నియోజవర్గంలో వికలాంగులకు త్రీ వీలర్ బైకులు ఇచ్చాను. కాళేశ్వరం ప్రాజెక్టు లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఎడారి అయ్యేది. పాలకుర్తిని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాను అని అన్నారు ఎర్రబెల్లి దయాకర్ రావు.

## కేసీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మాజీ ఎంపీ మధు యాష్కీ

ఢిల్లీ, జనవరి 28 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ స్ట్రాంగ్ కౌంటరిచ్చాడు. త్వరలోనే కేసీఆర్ ఫామ్ హౌస్‌పై విచారణ చేసి అవినీతిని వెలికితీస్తామని హెచ్చరిక చేశారు. దీంతో, తెలంగాణలో రాజకీయం మరోసారి రసవత్తరంగా మారింది. కాగా, మధు యాష్కీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడానికి బీఆర్ఎస్ నేతలు గుంట నక్కలా వేచి చూస్తున్నారు. కానీ, మా ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదు. అనేక మంది విపక్ష ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు. నేను పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. పార్టీ గెలుపు కోసం పనిచేస్తాను. రాష్ట్రంలో పీసీసీ అధ్యక్ష పదవి ప్రస్తుతం ఖాళీగా లేదు. అధిష్టానం బాధ్యతలు ఇస్తే నిర్వహిస్తాను అని స్పష్టం చేశారు.

## రేషన్ కార్డుల ఈ-కేవైసీ గడువుపై ప్రభుత్వం కీలక నిర్ణయం




తెలంగాణ బ్యూరో, జనవరి 28 (తీన్మార్ న్యూస్): రేషన్ కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభ వార్త చెప్పింది. తాజాగా ఈ-కేవైసీ గడువుపై కీలక నిర్ణయం తీసుకుంది తెలంగాణ సర్కార్. జనవరి 31వ తేదీతో ఈ-కేవైసీ గడువు ముగియనున్న నేపథ్యంలో ఈ సమయాన్ని ఫిబ్రవరి చివరి వరకు పొడిగించాలని నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ పౌరసరాఫరాలశాఖ ఉ త్తర్వులు జారీ చేసింది. చాలా రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్రం ఫిబ్రవరి నెలాఖరు వరకు సమయాన్ని పెంచింది. ప్రస్తుతం తెలంగాణలో కూడా రేషన్ కార్డుల ఈ-కేవైసీ 75.76శాతం పూర్తి అయింది. గడువు పెంచిన నేపథ్యంలో ఫిబ్రవరి నెలఖరుకల్లా 100 శాతం పూర్తి చేయాలని పౌరసరాఫరాలశాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ అన్ని జిల్లాల ఆదనపు కలెక్టర్లను, సంబంధిత అధికారులను ఆదేశించారు.

## మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలు

తెలంగాణ బ్యూరో, జనవరి 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో 2023 %--% 24 విద్యాసంవత్సరానికి గానూ పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి నెలలో జరగనున్న సంగతి తెలిసిందే. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏడాది దాదాపు 5.07 లక్షల మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 2,700 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. నిరుటి కంటే ఈ ఏడాది 15 వేల మంది అదనంగా పరీక్షలు రాయబోతున్నారు. దీంతో గతేడాది కంటే ఈ ఏడాది 50 అదనపు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇలా ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో ఒక పరీక్ష కేంద్రాన్ని 'ఏ' పరీక్ష కేంద్రంగా, మరొక దానిని 'బీ' కేంద్రంగా వ్యవహరిస్తారు. ఒక్కో కేంద్రంలో ఇద్దరు పోలీసులను బందోబస్తు కోసం వినియోగించాలని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువు తేదీని విద్యాశాఖ మరోమారు పొడిగించింది. ఆలస్య రు-సుముతో చెల్లించేందుకు ఎస్సెస్సీ బోర్డు అవకాశం కల్పించింది. ఇప్పటి వరకూ ఫీజు చెల్లించని రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు రూ.1000 ఆలస్య రుసుమును ఫిబ్రవరి 5లోగా చెల్లించవచ్చని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.